తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 17 ఆగష్టు 2026 | పేజీలు : 8



Follow :



## ఖమ్మంలో బిఆర్ఎస్ బలం

# ఏ మాత్రం తగ్గలేదు

- ○ మంత్రి తుమ్మల అరాచకాలను ప్రోత్సహిస్తున్నారు
- ○ ఇసుక, మట్టి, భూముల దోపిడీకి పాల్పడుతున్నారు
- ○ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడమే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం ఖానాపురం హవేలీలో నిర్వహించిన బూత్ స్థాయి ఏజెంట్ల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గంలో బూత్ స్థాయి ఏజెంట్లు, నాయకులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరిస్తూ విశేష కృషి చేశారని పువ్వాడ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి నివాసాన్ని పరిశీలిస్తూ బూత్ స్థాయి ఏజెంట్ గుర్తింపు కార్డులతో బాధ్యతాయుతంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు

మిగతా 2లో



# బోనాలతో మారుమోగిన గ్రామాలు

**ఘనంగా ముత్యాలమ్మ మారమ్మకు బోనాలు..**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**మోత్కూరు ఆగస్టు 16(జనం సాక్షి)**
మోత్కూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వనమాసాలు మారమ్మ, ముత్యాలమ్మ బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను ప్రత్యేకంగా అలంకరించి నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు చేరుకున్నారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు అమ్మవారిని స్మరిస్తూ బోనాలు సమర్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బోనాల ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, యువత, పెద్దలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించడంతో పండుగ శోభ సంతరించుకుంది. వనమాసాలు మారమ్మ, ముత్యాలమ్మలను గ్రామ దేవతలుగా కొలుస్తూ ఏటా సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా వేడుకలను నిర్వహించు కోవడం ద్వారా తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నామని వారు పేర్కొన్నారు. బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. అమ్మవారి నామస్మరణతో గ్రామాలు మార్మోగాయి.



## భద్రాచలంలో రేపు విద్యుత్ అంతరాయం

**భద్రాచలం ఆగస్టు 16 (జనంసాక్షి)**
భద్రాది కొత్తగూడెం జిల్లా :- విద్యుత్ శాఖ చేపట్టనున్న నిర్వహణ పనుల నేపథ్యంలో సోమవారం భద్రాచలం, బూర్గంపహాడ్, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ కె. జీవన్ కుమార్ తెలిపారు. నిర్వహణ పనుల కారణంగా ఆయా మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు. అత్యవసర అవసరాలకు సంబంధించిన పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచే సమయంలో వినియోగదారులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత సమయం అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించనున్నట్లు తెలిపారు.





**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశయాలకు గండి కొడుతున్న వైనం..**

**ప్రశ్నిస్తే బెదిరింపులు.. అక్రమ కేసులతో వేధింపులు..**

**వాటర్ బాటిల్స్‌పై క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు.. ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తిన తీరు..**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ఆందోళనలో స్థానికులు**

**చండూరు, ఆగస్టు 16 (జనంసాక్షి)**
మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను నిర్మూలించి, మద్యం మహమ్మారి నుంచి పేద కుటుంబాలను కాపాడేందుకు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం శ్రమిస్తుంటే.. చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్వాగత్ వైన్స్ నిర్వాహకులు మాత్రం ఆయన ఆశయాలను తుంగలో తొక్కుతున్నారు. కాసుల కక్కుర్తితో కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ సామాన్య ప్రజల ప్రాణాలతో యథేచ్ఛగా చెలగాటమాడుతున్నారు. ప్రశ్నిస్తే దౌర్జన్యాలు.. స్వాగత్ వైన్స్ ఎదురు కేసులు చండూరు పరిధిలోని స్వాగత్ మద్యం దుకాణంలో నాసిరకం,

మిగతా 2లో



## ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమ్మె

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 16 (జనంసాక్షి)**
ఈరోజు సిఐటియు ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ అధ్యక్షతన జరిగిన జేఏసీ సమావేశం. ఈ సమావేశంలో ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, తుమ్మవివిష్ణు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాల నీ, డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు . ఆటో ఈఎంఐ కిస్తీలు ( ఫైనాన్స్ ) కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఎంతో మంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసు కుంటున్నా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు .

మిగతా 2లో

# ఖమ్మంలో బిఆర్ఎస్ బలంపై మాత్రం తగ్గలేదు

పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో ఒకప్పుడు దాదాపు 3 లక్షల 28 వేల ఓట్లు ఉండగా, సవరణ ప్రక్రియ నాటికి సుమారు 2 లక్షల 48 వేల ఓట్లకు చేరాయని చెప్పారు. దాదాపు 80 వేలకుపైగా ఓట్లలో మార్పులు జరిగాయని పేర్కొన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను పార్టీ నాయకులు, కార్యకర్తలు చివరి వరకు పర్యవేక్షించాలని సూచించారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కొందరు అటూ ఇటూ మారినప్పటికీ, కేసీఆర్ నాయకత్వంపై, బీఆర్ఎస్ సిద్ధాంతాలపై నమ్మకంతో నిలిచిన నిజమైన కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని పువ్వాడ అన్నారు. ఊహాగానాలు, పుకార్లకు తావులేకుండా ఖమ్మం నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం ఏమాత్రం తగ్గలేదని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కమిటీలను మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు.

**తుమ్మల అరాచకాలను ప్రోత్సహిస్తున్నారు**

ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు. గతంలో తనపై ఖాశీం రజ్వీ అంటూ తప్పుడు ప్రచారం చేసిన కొందరు ప్రస్తుతం తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆయన కుమారుడి పక్కన ఉంటూ అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇసుక, మట్టి, భూములను దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు కల్పించినా బీఆర్ఎస్ పార్టీతోనే కార్యకర్తలు ఉన్నారని, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని పువ్వాడ అన్నారు. ఖమ్మం బస్టాండ్‌ను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిస్తే దానిపై అనేకమంది విమర్శలు చేశారని గుర్తుచేశారు. గోళ్లపాడు కాలువను సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. మున్నేరుపై తీగల వంతెన, రక్షణ గోడలు, ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణాలకు అప్పటి కేసీఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. వాటికి నిధులు విడుదల చేసి, జీవోలు జారీ చేశామని తెలిపారు. మున్నేరు వరద బాధితులకు శాశ్వతంగా అండగా నిలవాలనే ఉద్దేశంతోనే రక్షణ చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అభివృద్ధికి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకునే విధంగా ఏం చేశారని పువ్వాడ ప్రశ్నించారు.

× అసత్య ప్రచారాలను నమ్మవద్దు

తాను ఖమ్మం నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. నాలుగు దశాబ్దాలుగా పువ్వాడ కుటుంబానికి ఖమ్మం నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సామాజిక మాధ్యమాల్లో తన పేరు కనిపిస్తే కొందరు ఉబలాటపడుతున్నారని వ్యాఖ్యానించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పువ్వాడ ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన ఏడాదికే కాలువ సీసీ లైనింగ్ కూలిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన దేవరపల్లి?ఖమ్మం జాతీయ రహదారికి కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్రెడిట్





తీసుకునేందుకు ఆరాటపడుతున్నారని పువ్వాడ ఎద్దేవా చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్‌కుమార్, పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, భీరెడ్డి నాగచంద్రారెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, దండా జ్యోతి రెడ్డి, బిక్కసాని జస్వంత్, బత్తుల మురళి, దేవభక్తిని కిశోర్ బాబు, వంకుడోత్ సురేష్, కందాల వీరేందర్‌గౌడ్, వల్లభనేని రామారావు, షకీనా, గాదె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమ్మె

ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారు .అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుంది . ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయి . రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయక పోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్ధకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలన్నారు . రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు . ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

## చండూరు స్వాగత్ వైన్స్‌లో కల్తీ మద్యం కలకలం..

కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైన్స్ సిబ్బంది వినియోగదారులతో తీవ్ర దురుసుగా ప్రవర్తిస్తూ.. నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారు. కల్తీ మద్యంపై ఆధారాలతో నిలదీసిన వారిని భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా, పోలీసులతో కుమ్మక్కై ఎదురు కేసులు బనాయిస్తున్నారనే విమర్శలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి.వాటర్ బాటిళ్లపై క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల దందా మద్యం విక్రయాల్లో జరుగుతున్న గోల్‌మాల్‌కు పరాకాష్టగా, స్వాగత్ వైన్స్‌లో వాటర్ బాటిళ్లపై కూడా ప్రభుత్వ మద్యం క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు దర్శనమిస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ స్థాయి మోసం జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమా లేక వైన్స్ వ్యాపారులతో లాలూచీ పడ్డారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాణాలు పోయే ప్రమాదం.. తక్షణ చర్యలు అవసరం ఏ సమయంలో ఏ మద్యం తాగితే ఏ రోగం వస్తుందో, ఎవరి ప్రాణాలు గాల్లో కలుస్తాయోనని చండూరు ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. లైసెన్సులు ఇచ్చింది వ్యాపారం చేసుకోవడానికా లేక ప్రజల ప్రాణాలు తీయడానికా అని మున్సిపాలిటీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. స్వాగత్ వైన్స్‌పై సమగ్ర విచారణ జరిపి, కల్తీ దందాకు పాల్పడుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ .






# భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి నిత్య కల్యాణం

### భక్తిశ్రద్ధలతో అభిషేకం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**భద్రాచలం ఆగస్టు 16 (జనంసాక్షి)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానం లో ఆదివారం నిత్య కల్యాణం, అభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిపారు. ఆలయ అంతరాలయంలో వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తరాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచామృతాలు, పవిత్ర జలాలతో అభిషేకం చేసి, వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. అభిషేక సమయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామివారి నిత్య కల్యాణోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారి కల్యాణ



క్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన కల్యాణోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనం, సేవలనిర్వహణను సిబ్బంది సమన్వయంతో చేపట్టారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 16 (జనంసాక్షి)**

మహా ప్రవక్త ముహమ్మద్ (స) జన్మదిన నెలను పురస్కరించుకొని జమాతే ఇస్లామీ హింద్ నార్త్ మహిళ శాఖ విభాగం ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న గర్భిణీలు, శిశువులకు పాలిచ్చే తల్లులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నార్త్ మహిళా విభాగం అధ్యక్షురాలు హుస్నేన్ బీ మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ వారి జీవితమంతా పేదలు, అనాథలు, నిరుపేదలు, బలహీనులు మరియు బాధితులకు అండగా నిలవడానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన చూపిన కరుణ, సేవాభావం మరియు మానవతా విలువలను ఆదర్శంగా తీసుకొని, సమాజంలోని అవసరమైన వారికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు ఈ సందర్భంగా ఆస్పత్రిలోని డాక్టర్లను ,నర్సులను కలుసుకొని ఆస్పత్రి లో రోగులకు అంధ చేస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులను పరామర్శించి , వారి ఆరోగ్య స్థితిగతులను , ఆస్పత్రిలో చేస్తున్న చికిత్సలను తెలుసుకున్నారు కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఆరిఫా బేగం హబీబా, తస్లీమ్, తస్వీర్, తబస్సుమ్, షమ్సున్నిసా, సాజిదా, ఆఫియా, ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం

**భద్రాచలం ఆగస్టు 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలోని స్థానిక ఆర్థిక వ్యాపారుల సంక్షేమం కోసం పనిచేస్తున్న శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు సభ్యత్వ నమోదు కమిటీ సమావేశం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. సమావేశంలో సభ్యుల సమక్షంలో పలు కీలక అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. సభ్యత్వం పొందేందుకు అర్హులైన వ్యాపారుల నుంచి అప్లికేషన్ ఫారాలు స్వీకరించాలని సమావేశంలో నిర్ణయించారు. దరఖాస్తులను పరిశీలించి (స్క్రూటినీ) ప్రాథమిక ఓటర్ల జాబితాను రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఓటర్ల జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని చాంబర్ ఆఫ్ కామర్స్ వారి సమక్షంలో తెలియజేసి పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితా (ఫైనల్ ఓటర్స్ లిస్ట్) విడుదల చేయనున్నట్లు కమిటీ వెల్లడించింది. ఈ సమావేశంలో చాంబర్ అధ్యక్షుడు చారుగుండ్ల దేవీ ప్రసాద్, చారుగుండ్ల శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, చెరుకూరి మల్లికార్జునరావు, కురిచేటి శ్రీనివాస్, పద్మశాలి రవి కుమార్, సర్వజ్ఞ నామోదు కమిటీ సభ్యులు, తాండ్ర వెంకట రమణారావు, యాకోబు రామచంద్రరావు, చలగర్ల నాగేశ్వరావు, ఇజ్జర్ల బాబిరాజు తదితరులు పాల్గొన్నారు. కమిటీ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 48వ వార్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆహ్వానం మేరకు కోట మైసమ్మ అమ్మవారిని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలవడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనదని తెలిపారు. అమ్మవారి



ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ ఈర్ల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,మన్నెం అరుణ మల్లేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు



మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, చెంచల నిఖిల్, అబ్బాస్, గుగులోత్ నాగు నాయక్, పడిదల రవి, గుణగంటి సైదులు గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ ఇండ్ల వీరయ్య, కమిటీ సభ్యులు ఎలగందుల లక్ష్మీనారాయణ, కోల నిరంజన్, మారిపెద్ది లక్ష్మయ్య, ఇండ్ల శ్రీనివాస్, సారగండ్ల శ్రీను, గండు మిన్నయ్య, అర్చకులు శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.





## బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శం

**- ములకలపల్లి రాములు**

మునగాల, ఆగష్టు 16(జనంసాక్షి):
సిపిఎం సీనియర్ నాయకురాలు బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఆదివారం బహుదొడ్డి స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోనూ తదన అనంతరం జరిగిన ప్రజా ఉద్యమాల్లో బహుదొడ్డి రామారావు కుటుంబం అద్వితీయమైన పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచులు రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ సాంబయ్య, ములకలపల్లి సైదులు, ముంత రాములు, మామిడి గురుమూర్తి, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు చిన్న సైదులు, నందిగామ చిన్న రాములు, రావులపెంట శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఉండాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఉండాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 1వ, 2వ వార్డుల్లో ముత్యాలమ్మ బోనాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, అబ్దుల్ రహీం, కౌన్సిలర్లు బానోతు సైదులు, తన్వీర్ హుస్సేన్,కొండపల్లి దిలీప్ రెడ్డి, మన్నెం అరుణ మల్లేష్, గుణగంటి హేమ సతీష్, కోడి శిరీష శివ, చెంచాల మణిలత శ్రీనివాస్, శ్రీదండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలేటి మాణిక్యం, నరేందర్ నాయుడు, చెంచాల నిఖిల్ నాయుడు,ఒకటవ వార్డు ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షుడు రావులకొల్లు మల్లేష్, ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లయ్య,కోశాధికారి రాంబాబు, కమిటీ సభ్యులుబూర సైదులు, శేఖర్, మనోహర్, సురేష్, శివమణి, లక్ష్మయ్య, దయాకర్, రవి, లింగయ్య, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా ఆగస్టు 16 జనం సాక్షి :**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండల కేంద్రం కొరివేనిగూడెం గ్రామంలో ప్రమాదాల్లో గాయపడినవారిని, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే బాధితులు సీత నాగరాజు, సీత మంగమ్మ, దైద లక్ష్మణ్, సీత రాములు, తకేళపల్లి వెంకటయ్య కుటుంబ సభ్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైన వైద్య సహాయం మరియు ఇతర సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పేర్ల వసుమతి?రవి, ఉపసర్పంచి రామచంద్రు?శంకరమ్మ, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసునూరి కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు మేరెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ఉద్యోగులు, అనుముల మండల నాయకులు, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల శీను కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి పురపాలక చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ



**సూర్యాపేట (జనంసాక్షి):**బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బేచిరాగ్ మాధారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా వారుఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు జహీర్, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, నిమ్మల కీర్తి లవన్, కుంభం రాజేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, దేవాలయం కమిటీ చైర్మన్ మారం వెంకట రెడ్డి,గౌరవ అధ్యక్షులు వల్దాస్ ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి ఉపేందర్, కోశాధికారి ఆకారపు పరిపూర్ణచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్దాస్ రాజీవ్, నాగమ్మ, హనుమంతరావు, మంగ్తా నాయక్, ప్రతాప్ రెడ్డి,రవీందర్,అజయ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మస్తాన్ బిర్యానీ సెంటర్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారులకు సేవలు అందించాలని అన్నారు. నూతనంగా నిర్మించే వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఎస్ కె బాబా, అబ్బాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,మన్నెం అరుణ మల్లేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, చెంచల నిఖిల్, అబ్బాస్, గుగులోత్ నాగు నాయక్, పడిదల రవి, గుణగంటి సైదులు గౌడ్, ఎస్.కె సైదులు, బీరవాలు కరుణాకర్ రెడ్డి, మోహీన్ పాషా, బుక్క ఉపేందర్, శివ, గోల్కొండ శ్రీకాంత్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ వెంకట్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు



**యాదగిరిగుట్ట ఆగస్టు 16 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రాండ్ గా జరిగాయి. జన్మదినం సందర్భంగా ముందుగా యదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కొండక్రింద వైకుంఠ ద్వారం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ ని కట్ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట లో ప్రధాన రహదారిలో రోడ్ షో లో పాల్గొన్నారు. రోడ్ షో ఆద్యంతం బాణా సంచా పేల్చుతూ ఆటపాటలతో ఉర్రూతలుగారు బీఆర్ఎస్ శ్రేణులు. అలాగే మండలం లోని వంగపల్లి గ్రామంలో గల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. జన్మదిన వేడుకలకు ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ వెంట తీసుకువచ్చిన కేక్ కట్ చేపించి శాలువాలతో సత్కరించారు. జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొనడం తో సందడిగా మారింది.

## బొమ్మలరామారంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**బొమ్మలరామారం ఆగస్టు 16 ( జనంసాక్షి)**
ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాల్ నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ భరత్నాయకులు కట్ట శ్రీకాంత్, సత్యనారాయణ , మల్లేష్, పలువురు మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు , కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న సోమ సుందర్ రెడ్డి

**నేరేడుచర్ల ఆగస్టు 15 (జనంసాక్షి ):**
నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా పనిచేస్తున్న సోమ సుందర్ రెడ్డి ఉత్తమ ఎంపీడీవో అవార్డు శనివారం అందుకున్నారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందన్ లాల్ ,ఎస్పీ నరసింహ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషాన్ని కలిగించిందని తన ఉద్యోగరీత్యా జీవితంలో పడ్డ కష్టానికి ఈ అవార్డు అందుకోవడం తృప్తి కలిగించిందని ఆయన అన్నారు. అవార్డు అందుకోవటం పట్ల నేరేడుచర్ల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నేరేడుచర్ల పట్టణ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## యువత గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల, ఆగష్టు 16(జనంసాక్షి):** నిరుద్యోగ యువత గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని రిటైర్డ్ గ్రంథాలయ జిల్లా అధికారి శ్యామ్సుందర్రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖల్గూడెం గ్రామంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగుల యువత కోసం 7వేల పోస్టులను మంజూరు చేసిందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు జెట్టి వీరారెడ్డి, బోళ్ల ప్రతాపరెడ్డి, పాఠకులు రెడ్డిమళ్ల నాగరాజు, పూజ విజయ్, ఏనుగుల శంకర్రావు, మండవ సతీష్, రణబోతు నాగిరెడ్డి, లైబ్రేరియన్ మొలుగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఉఓఖూ మండల కమిటీ ఎన్నిక అధ్యక్షుడుగా ఖాదూరి క్రిష్ణ



**యాదగిరిగుట్ట ఆగస్టు 16 (జనం సాక్షి):**యాదగిరిగుట్టలో జరిగిన గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం మండల కమిటీ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా జోగు శ్రీనివాస్, అధ్యక్షులుగా ఖాదూరి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా కుండె రాములు, ఉపాధ్యక్షులుగా గుండా ప్రవీణ్, కొక్కలకొండ దేవేందర్, సహాయ కార్యదర్శులుగా కర్రె మల్లేష్ కమిటీ సభ్యులుగా నక్కల బాలనర్సయ్య, చిన్నం రాములు, సుంకె కనకయ్య, వడ్డె గౌరయ్య, బుడిగె కిష్టయ్య ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు ఖాదూరి క్రిష్ణ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో వృత్తిదారుల సంక్షేమం కోసం పోరాడుతామన్నారు.



## అక్షర కిరణం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్న ప్రసాద వితరణ

**నల్గొండ జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు చీదళ్ళ లింగయ్య**

**హాలియా ఆగస్టు 16 జనంసాక్షి**
నల్గొండ జిల్లా ఆర్యవైశ్యసంఘ ఉపాధ్యక్షుడు చీదళ్ళ లింగయ్య ద్వితీయకుమారుడు చీదళ్ళ శ్రీకాంత్. వాసవి పెళ్లిరోజు సందర్భంగా హాలియాలోని అక్షర కిరణ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగులకు ఆదివారం మా హ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆడంబరాలకు పోకుండా దివ్యాంగుల ఆశ్రమంలో మహా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకము అని అన్నారు ఈ కార్యక్రమంలో అనుము ల మండల ఆర్య సంఘం పెద్దలు వీరమళ్ళ.కృష్ణయ్య. యాద ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, భద్రతే లక్ష్యంగా అవగాహన సదస్సు


- నాంచారిపేటలో ఎస్ఐ కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై గ్రామస్తులకు దిశానిర్దేశం
- పాల్గొన్న సర్పంచ్ మల్లేష్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు

**మోటకొండూరు, ఆగష్టు 16 (జనంసాక్షి):**
పెరుగుతున్న నేరాలను అరికట్టడం, ప్రజల భద్రతే లక్ష్యంగా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఆవశ్యకత, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన, సైబర్ నేరాలపై గ్రామస్తులకు, యువతకు అవగాహన కల్పించారు.

**అప్రమత్తతే శ్రీరామరక్ష: ఎస్ఐ కుమారస్వామి యాదవ్**

ఈ సందర్భంగా ఎస్ఐ కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) విపరీతంగా పెరుగుతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు చెప్పవద్దని, వాట్సాప్/మెసేజ్‌లలో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అలాగే, గ్రామంలో అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా నివారించడంలో సీసీ కెమెరాలు అత్యంత కీలకమని, వీధులు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక, వార్డు సభ్యురాలు కప్పే సబిత, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కంది వెంకట్ రాం రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కల్లూరి సత్యనారాయణ, స్థానిక యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## నేటి నుండే మండల స్థాయిలో ప్రజావాణి సేవలు



**బొమ్మలరామారం ఆగస్టు 16 (జనంసాక్షి)**
నేటి నుండి ప్రజావాణి సేవలను అందుబాటులో ఉంటాయని మండల ఎంపీడీవో శ్యామల ప్రకటన చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మండల స్థాయిలోనే ప్రజా సమస్యలు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి నుండి ప్రతి సోమవారం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఇట్టి కార్యక్రమంలో మండల స్థాయిలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించి , సంబంధిత సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపడతారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (16)**
ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహీందర్ రెడ్డి జన్మదిన వేడుకల ను ఆత్మకూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి రాయిపల్లి మాజీ సర్పంచ్ పంజాల వెంకటేష్ గౌడ్ పారుపల్లి మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్ మొరిపిరాల మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి మరియు మండల నాయకులు భాను ప్రకాష్ మరియు వివిధ గ్రామ సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కందుల మదన్ రెడ్డి



**హాలియా ఆగస్టు 16 జనంసాక్షి :** అనుముల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నాయుడుపాలెం గ్రామా సర్పంచును కందుల మదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని. తన ఎన్నికకు సహకరించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కొందూరు జై వీర్ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లభ రెడ్డి. రాజా రమేష్ యాదవ్. భానుచందర్ రెడ్డి రవి నాయక్ లాలునాయకు లాలూ నాయక్. బిట్టు రవి. పగడాల సైదులు రవి నాయకుడు తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి మండలం పులికుంట్ల గ్రామానికి చెందిన గిరి చోటు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందాడు. ప్రస్తుతం స్వగ్రామం పులిగుంట్ల వచ్చాడు. కెఎంపి హెల్పింగ్ హాండ్ సభ్యులు గిరి ఇంటికి ఆదివారం వెళ్లి పరామర్శించారు. కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున 14 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, ఎండి లతీఫ్, సంగెపు మురళి, సైదులు, ముదిగొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు జర్నలిస్టులు



**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (16)**
ఆలేరు మాజీ ఎమ్మెల్యే.. ప్రభుత్వ విప్..గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మకూర్ జర్నలిస్టులు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో..ఆత్మకూర్ సీనియర్ రిపోర్టర్ నమస్తే తెలంగాణ విలేకరి ఎలిమినేట్ నగేష్,ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ విలేకరి జిల్లా స్టాపర్ మచ్చ రమేష్,ఆత్మకూరు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఆత్మకూర్ జనంసాక్షి విలేకరి రాచమల్ల నాగరాజు, రాజ ముద్ర దినపత్రిక విలేకరి మేడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చిట్యాల మండలంలో ప్రతి సోమవారం ప్రజావాణి

**చిట్యాల, ఆగస్టు 16 ( జనంసాక్షి):**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునిపరిష్కరించేందుకు చిట్యాల మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్, నల్లగొండ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 17, 2026 సోమవారం ఉదయం 10 గంటలకు చిట్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది.మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని అధికారులు తెలిపారు. అలాగే మండల స్థాయి అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో ఉదయం 9.40 గంటలకు కార్యాలయానికి హాజరుకావాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## 22 నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు
# టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర..


**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం**

**సుబ్లేడులో షోయబుల్లా ఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభం**

**నియోజకవర్గాల వారీగా కొనసాగనున్న యాత్ర**

**విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 16(జనంసాక్షి)**
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం ఈనెల 22వ తేదీ నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా పాదయాత్ర నిర్వహించాలని తలపెట్టినట్లు చెప్పారు. నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు, కవి షోయబుల్లా ఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గం తిరుమలాయ పాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని అయన విగ్రహం వద్ద నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. సుబ్లేడులో మొదలయ్యే ఈ పాదయాత్ర అక్కడి నుంచి నేరుగా తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో కొనసాగుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని జర్నలిస్టులతో కలిసి సాగే ఈ పాదయాత్రకు ప్రజాప్రతి నిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంఘీ భావం తెలపాల్సిందిగా కోరారు. నియోజకవర్గాల వారీగా సాగే ఈ పాద యాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.



## మన సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

### ఘనంగా ఊర ముత్యాలమ్మ బోనాల పండుగ

**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ దేవతలను ఆరాధించి బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ప్రజలందరూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,మున్సిపల్ కౌన్సిలర్లు కోడి శిరీష శివ,వల్దాసు లక్ష్మీ శ్రీను,కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, మన్నెం అరుణ మల్లేష్, కొనతం రాజేష్ రెడ్డి, చెంచల మణిలత శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుంటి భానురేఖ సైదులు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అన్నమయ్య రాము, పట్టణ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, సారగండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగంపల్లి లో బోనాల పండుగ

**నూతనకల్ ఆగస్టు 16(జనంసాక్షి)**
నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రజలకు ఆయురారోగ్యాలు పాడిపంటలు ప్రజలు చల్లగా ఉండాలని గ్రామ దేవతలు అయినా ముత్యాలమ్మ, ఊర ముత్యాలమ్మ, మైసమ్మ తల్లులకు శ్రావణ మాసంలో బియ్యము పప్పు పాలు బెల్లం కలిపి బోనం చేసి దేవతలకు నైవేద్యంగా బోనమును సమర్పించుకుంటారు. మొక్కులు ఉన్న వారు దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించుకుంటారు. కోళ్లు,యాటపోతులను బలి ఇచ్చి మొక్కులను చెల్లించుకుంటారు. పూజారులుగా శాలివాహన కుమ్మరి, రజక వారు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించుకొని పూజలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు చిన్న వెంకన్న, ఉప సర్పంచ్ కారింగుల శేఖర్ గౌడ్, గ్రామ పౌరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## రచయితలు, కవులు, కళాకారులు..
# సామాజిక ప్రజాస్వామ్య దిశగా నడవాలి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 16 (జనంసాక్షి):** రచయితలు కవులు కళాకారులు ఆలోచనాపరులు మేధావులు సామాజిక ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా నడవాలని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు.ఆదివారంనాడు ఫోరం రెండవ రాష్ట్ర మహాసభలు ఘనంగా జరిగాయి ఈసందర్భంగా ప్రారంభ సమావేశం ప్రముఖ సామాజిక సాహితీ వేత్త మెట్టు రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక అధ్యయన వేత్త డా.గోపినాథ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఒక విలువుగా అమలు కావడంలేదని అన్నారు.రచయితలు కవులు ఈ అంశాన్ని గుర్తించాలని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యం -సాంస్కృతిక సంభాషణ అనే అంశంపై జరిగిన మొదటి సమావేశంలో సదస్సు ప్రస్తావనను ప్రముఖ కవయిత్రి మెర్సీ మార్గరెట్ చేయగా కథకుడు దాదా హయత్, కవి విమర్శకులు కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన్ ప్రారంభోపన్యాసం చేస్తూప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలను యువత అర్థం చేసుకుంటున్న తీరు తెన్నులను వివరించారు. విద్యా సాగర్,రుపారుక్మిణి సమూహ లక్ష్యాలను తెలిపారు. మొదటి సమావేశంలో ప్రజాస్వామ్యం పౌరసత్వ సమస్య అనే అంశంపై కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్.మల్లారెడ్డి, ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు జహాఆరా పౌరసత్వం పై విస్తృతో పన్యాసం చేశారు .ధరణికోటరమేష్ కుమార్,ఫణిమాధవి,నాలేశ్వరం శంకరం తమ అభిప్రాయాలను తెలిపారు. అనంతరం సాహిత్యంలో బహుళ అస్తిత్వాలు-ప్రజాస్వామిక ధృక్పథం అనే అంశంపై ప్రముఖ కవి రచయిత సుంకిరెడ్డి నారాయణ రెడ్డి,,జిలుకరశ్రీనివాస్ షాజహాన,గాజోజి నాగభూషణం తోటి సుభాషిణి మాట్లాడారు చివరి సమావేశం గా వర్తమాన సాహిత్య సందర్భం-సమూహ ఆచరణపై జరిగిన చర్చలో కవి సీతారాం, స్కైబాబ, ఇబ్రహీం నిర్గుణ్ సునంద మాట్లాడారు.భూపతి వెంకటేశ్వర్లు సదస్సు నివేదిక ను సమర్పించారు. చివరగా సమూహ నూతన కార్యవర్గ సభ్యుల పేర్లను భవిష్యత్తు కార్యాచరణ ను కాత్యాయని విద్మహే, ఏ.కె.ప్రభాకర్ ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కవులు కళాకారులు ఆలోచనాపరులు రచయితలు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు






# నేడే మండల స్థాయిలో ప్రజావాణి
## - ఎంపీడీవో జమలా రెడ్డి

**బూర్గంపహాడ్ ఆగస్టు 16 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో. ఎంఎస్ నెం.4 మేరకు సోమవారం బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె. జమలా రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించనున్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# బండారు సైదులు ఆకస్మిక మృతి

**తిరుమలాయపాలెం ఆగస్టు 16 జనంసాక్షి**



తిరుమల పాలెం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు బండారు సైదులు గారు శనివారం రాత్రి 12 గంటలకు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మృతి సందర్శించి మేడిపల్లి గ్రామంలో అర్పించడం జరిగింది అనంతరం రమేష్ మాట్లాడుతూ సైదులు మృతి చెందడం పార్టీకి తీరంలోని సైదులు పార్టీ విశేషణ సేవలో మరువలేని పార్టీ మండల కమిటీ సభ్యుడిగా మన ప్రాంత ఉద్యమ విస్తరణ కోసం కృషి చేశారని చిన్నతనం నుండి ఎత్తైన ఎర్రజెండా దించకుండా చనిపోయే వరకు తన దేహం పై ఎర్రజెండా కప్పుకొని పోయాడని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటు అని అన్నారు అనంతరం గ్రామంలో సైదులు అంతిమయాత్ర పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా కార్యకర్తలు మండల కార్యకర్తలు తరలివచ్చి కొనసాని నివాళులర్పించి ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను కొత్తపల్లి ఎంకన్న అంగిరేకుల నరసయ్య తదితర నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# పిండిపూలు గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు ఎత్తిన ఆడపడుచులు

**తిరుమలాయపాలెం ఆగస్టు 16 జనంసాక్షి**
తిరుమల పాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఈరోజు ముత్యాలమ్మ జాతరను అత్యంత వైభవతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగినది శాస్త్ర సందర్భంగా డీజే చప్పలతో ఓరెక్కిన గ్రామం డీజే సప్పులతో ఆధ్యాదిక శోభనం సంతరించుకుంది కాలుస్తూ భక్తులు సంబరాలు జరుపుకోవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని డీజే చప్పల నడుమ ఉత్సవంగా ఆలయానికి చేరుకొని ముత్యాలమ్మ తల్లి బోనాల జాతరను పురస్కరించుకొని గ్రామ సర్పంచి కామిల సువార్త ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేర్చారు ఆలయ పరిసర పరిష్కాలను శుభ్రం చేయడంతో పాటు భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాటు చేశారు మార్గమంతా బోనాలతో తాడి వచ్చిన మహిళలు భక్తులు సందడితో పిండిపూలు గ్రామం కలకడలాలింది ఆలయానికి చేరుకున్న భక్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెల్లిన మిరియాల అని అమ్మవారిని వేడుకున్నారు జాతర సందర్భంగా భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు తరతరాలు వస్తున్న సంప్రదాయాలు కొనసాగిస్తూ కొందరు భక్తులు కోళ్లు మేకలతో సాంప్రదాయపద్ధ ంగా బల్లులు సమర్పించారు ప్రత్యేక పూజలు వాహనాల సమర్పణ మొక్కలతో ముత్యాలమ్మ తల్లి ఆలయం ప్రాంగణం భక్తులతో కటకటలాడింది బోనాలు ఊరేగింపుల్లో డీజే చప్పుడులో బాణాచనిలతో యువత మహిళలు భక్తులు ఉత్సవంగా పాల్గొన్నారు గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసిన
# కలప అక్రమదారులు అరెస్ట్
## ఏసీపీ సిసియస్ మహమ్మద్ సర్వర్

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 16 (జనం సాక్షి )**
ఫారెస్ట్ అధికారులు జారీ చేసిన అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసి కలప అక్రమ రవాణా చేసిన ఇద్దరు నిందుతులను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసిన రిమాండ్ తరలించినట్లు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్ లో ఖమ్మం ఫారెస్ట్ రేంజర్ ఫిర్యాదు మేరకు ఖమ్మం సిసియస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏసిపి మహమ్మద్ సర్వర్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ దర్యాప్తు చేసి నిందితులను ఆదివారం అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. కేసు వివరాలు ప్రకారం...నల్ల తుమ్మ కర్ర సరఫరా కోసం ఖమ్మం ఫారెస్ట్ కార్యాలయం నుండి వేరే ప్రైవేట్ వ్యక్తుల పేరు మీద అనుమతి పత్రాలను తీసుకోని దానిని టాంపరింగ్ చేసి సంద్ర కర్ర గా పేరు మార్చి, చుట్టు పక్కల గ్రామాలైన అయ్యగారూపల్లి, కురవి, సీరోలు, కంపెళ్ళి, మహబూబాబాద్ ప్రాంతాల్లో నుండి సంద్ర చెట్లను నరికి ఇట్టి నకిలీ పర్మిషన్ పేరు తో విజయవాడ కు చెందిన రాధే శ్యామ్ కు విక్రయించిన సూర్యాపేట జిల్లా, మోతే మండలం, గోప్య తండా కు చెందిన కర్ర వ్యాపారి కొర్ర శివ తో పాటు రాధే శ్యామ్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.నిందితుడు కొర్ర శివ పై వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో కూడా ఫారెస్ట్ కేసులు నమోదు అయినట్లు విచారణ తెలిందని తెలిపారు. రాధే శ్యామ్ అనే వ్యక్తి ఇట్టి కర్ర ను మధ్య ప్రదేశ్ లోని జాబువా పట్టణం లోని ఏ ఎం టర్ప్రైజెస్ అబ్దుల్ రహేమాన్ కు సరఫరా చేశారని, మధ్య ప్రదేశ్ లో ఇట్టి కర్ర ను పాన్ మసాలా లో వాడే కత్తా తయారీలో వాడుతారన్నారు. ఈ విధంగా సుమారు 9 లారీ ల కర్ర కు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో మరింత లోతుగా విచారణ కొనసాగుతుందని ఇతరుల ప్రమేయన్ని గుర్తించి అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసు నందు ప్రతిభ కనబరచిన ఏసీపీ సర్వర్, ఇన్స్పెక్టర్ ఎస్.రాజ్‌కుమార్ గౌడ్,ఎస్సై ఎ. వంశీ కృష్ణ, కానిస్టేబుల్ శ్రీనివాస్, హరి, జానీ, నరింహారావు, సుధీర్, సతీష్, సుందర్, శ్రీధర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభిందించారు.



# మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులపై కేసులు
## ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

**వలిగొండ, ఆగస్టు16(జనంసాక్షి)**
మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం తనిఖీలు చేస్తుండగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఉన్న ఇద్దరు ద్విచక్ర వాహనదారులపై కేసు నమోదు చేశారు. వారి వద్ద ఉన్న రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడితే 10,000 జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని ప్రజలందరూ కూడా చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు.



# భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్..!

- ఆయన మృతిపై సమగ్ర విచారణ జరపాలి..
- వామపక్ష పక్షి పార్టీల నాయకుల డిమాండ్..
- సహచరులు, బంధుమిత్రుల స్మృతులతో పుస్తకావిష్కరణ సభ
- మాస్‌లైన్ పార్టీ వైఖరిపై తీవ్ర విమర్శలు






**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 16 (జనంసాక్షి)**
విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన రాయల చంద్రశేఖర్ ఓ భగ్న విప్లవ ప్రేమికుడని పలు వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు అన్నారు. ఆయన జీవితం, మృతి, చివరి రోజుల్లో ఎదుర్కొన్న పరిస్థితులపై సమగ్రంగా చర్చిస్తూ "ఓ భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్" అనే పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. చంద్రశేఖర్ సహచరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు వివిధ విప్లవ, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన జీవితం, ఉద్యమ ప్రస్థానం, మృతి చుట్టూ నెలకొన్న సందేహాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.
చంద్రశేఖర్ మృతిని కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిళ్లు, చివరి దశలో చోటుచేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

**మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయి**
సభలో మాట్లాడిన పలువురు నాయకులు రాయల చంద్రశేఖర్ మృతిపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు, అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన మృతి వెనుక వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలంటే సమగ్ర విచారణ అవసరమని డిమాండ్ చేశారు.
ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులుపీ. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఏడు ప్రాంతాల్లో తిరుగుతూ విప్లవోద్యమంలో పనిచేశారని, ఆయన మృతిపై మైక్రో, మ్యాక్రో స్థాయిల్లోనూ విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన ఉద్యమ జీవితంలోని వివిధ దశలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

**50 ఏళ్ల విప్లవోద్యమంలో డీ-క్లాసిఫికేషన్ జీవితం**
సతీష్ చందర్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ దాదాపు 50 సంవత్సరాల విప్లవోద్యమ జీవితాన్ని కొనసాగించారని, డీ-క్లాసిఫికేషన్ జీవితం గడిపిన వ్యక్తిగా ఆయన ప్రస్థానాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టివేసే పరిస్థితులకు ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**మాస్‌లైన్ పార్టీ వైఖరిపై ప్రశ్నలు**
చంద్రశేఖర్ చివరి దశలో ఎదుర్కొన్న మానసిక పరిస్థితులపై కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ప్రదర్శించారు. మాస్‌లైన్ పార్టీతో ఆయనకు ఏర్పడిన విభేదాలు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, ఆయనను మానసికంగా కృంగదీసిన పరిస్థితులపై ప్రజెంటేషన్‌లో వివరించినట్లు సభ నిర్వాహకులు తెలిపారు.
రాయల చంద్రశేఖర్ సహచరి రాయల విమల మాట్లాడుతూ తనపై, తన భర్తపై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్ర వేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. తమ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను, చంద్రశేఖర్ చివరి రోజుల్లో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

**కమ్యూనిస్టులంతా ఒక్కటై ఆలోచించాలి**
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ మృతి విచారించదగినదని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన వారంతా విభేదాలను పక్కనపెట్టి ఒకటై ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. రానున్న కాలమంతా కమ్యూనిస్టులు దేనని పిడిఎస్‌ఈ నుండి వచ్చిన ఎందరో పెద్దపెద్ద పదవులకు ఉద్యోగాలకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు

**మృతి చెందిన నాటి నుంచి అపోహలు**
సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ మరణించిన నాటి నుంచి అనేక రకాల అపోహలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. సభలో విడుదల చేసిన ఆడియో ద్వారా ఈ వ్యవహారానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. వాస్తవాలను నిర్ధారించేందుకు సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు.

**పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి**
ఏకేఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ రాయల విమల రచించిన పుస్తకం మాస్‌లైన్ పార్టీతో పాటు విప్లవ పార్టీలన్నింటినీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రశ్నిస్తోందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వ్యక్తుల జీవితాలు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న సమస్యలపై రాజకీయ సంస్థలు బాధ్యతగా సమీక్షించుకోవాలని సూచించారు.
మధు మాట్లాడుతూ చంద్రశేఖర్ మృతి తర్వాత కూడా ఆయన కుటుంబంపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మాస్‌లైన్ పార్టీ తన వైఖరిపై సమీక్షించుకోవాలని, తమకు ఎలాంటి తప్పు లేకపోతే ఈ సభకు హాజరుకాకపోవడానికి కారణమేంటో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.

**ఆత్మహత్యా? హత్యా? వాస్తవాలు వెలుగులోకి రావాలి..**
సభలో కొంతమంది వక్తలు రాయల చంద్రశేఖర్ మృతిని "ఆత్మహత్యగా కాకుండా హత్యగా అనుమానించాల్సిన పరిస్థితులు ఉన్నాయి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి తుది నిర్ధారణ రావాలంటే స్వతంత్ర, సమగ్ర విచారణ అవసరమని వారు పేర్కొన్నారు.
చంద్రశేఖర్‌ను బలహీనమైన పరిస్థితుల్లోకి నెట్టివేసిన కారణాలు, ఆయన ఎదుర్కొన్న మానసిక ఒత్తిళ్లు, పార్టీ అంతర్గత పరిణామాలు, కుటుంబంపై వచ్చిన ఆరోపణలు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని సభలో పలువురు డిమాండ్ చేశారు.

**విప్లవోద్యమంలో చంద్రశేఖర్ పాత్రపై స్మరణ**
రాయల చంద్రశేఖర్ జీవితాన్ని స్మరించుకుంటూ పలువురు వక్తలు ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేసిన విధానాన్ని, ఉద్యమానికి అంకితమైన జీవితాన్ని గుర్తుచేశారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ఉద్యమానికే ప్రాధాన్యతనిచ్చిన ఆయనలాంటి కార్యకర్తల జీవితాలను చరిత్రలో నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.
పుస్తకావిష్కరణ సభ కేవలం ఒక పుస్తకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంగా కాకుండా, రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన ఉద్యమ ప్రస్థానం, కుటుంబం ఎదుర్కొన్న పరిణామాలు, మృతి చుట్టూ నెలకొన్న అనుమానాలపై బహిరంగ చర్చకు వేదికగా మారింది.

**నిజాలు వెలుగులోకి రావాలన్న డిమాండ్**
చంద్రశేఖర్ మృతిపై ఎవరి ఆరోపణలు నిజమో, ఎవరి వాదనల్లో వాస్తవం ఉందో తేల్చాల్సింది సమగ్ర విచారణ ద్వారానేనని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలకు అతీతంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని, విప్లవోద్యమంలోని సంస్థలు తమ వైఖరిని పునఃసమీక్షించుకోవాలని నాయకులు కోరారు. రాయల చంద్రశేఖర్ జీవితం, మృతి చుట్టూ కొనసాగుతున్న చర్చకు ఈ పుస్తకావిష్కరణ సభ మరోసారి తెరతీసింది. ఆయన మృతి వెనుక అసలు వాస్తవాలు ఏమిటన్నది సమగ్రంగా వెలుగులోకి రావాలంటే నిష్పాక్షిక విచారణే కీలకమనే అభిప్రాయం సభలో బలంగా వినిపించింది.
ఈ కార్యక్రమంలో ఎస్పాల్ సృజన అజయ్ మనోజ్ బృందం అనేక విప్లవ గేయాల ఆలపించారు.
ఈ కార్యక్రమంలో ఉపన్యాసించిన వారు సిపిఐ పార్టీకి చెందిన భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం కు చెందిన బొంతు రాంబాబు ఐఎఫ్టియు జాతి నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు మహిళా సంఘం నాయకురాలు పోటు కళావతి. పి ఓ డబ్ల్యు నాయకురాలు ఝాన్సీ. గౌరీ.పశ్య పద్మ, పీవీ శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్. కే వై రామచంద్రరావు, న్యూ డెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, ప్రముఖ కవి జీవన్ సార్, తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి రాయల చంద్రశేఖర్ అభిమానులు భక్త రామదాసు కళాక్షేత్రం లో పెద్ద ఎత్తున చేరుకోగా ఆయనకు ఘనమైన నివాళులర్పించారు.

## ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అవార్డు అందుకున్న తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్



**తిరుమల పాలెం ఆగస్టు 16 జనంసాక్షి :** ఉత్తమ సేవలందించిన పోలీస్ అవార్డు అందుకున్న ఎస్సై కూచిపూడి జగదీష్ శని వారం స్వతంత్ర దినోత్సవ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు తిరుమ లాయపాలెం మండలం పిండిపూలు గ్రామంలో ఇటీవల వృద్ధురాలు మర్డర్ కేసు కేసు చాకచక్యంగా వెలికి తీసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు దీనితో ఉత్తమ పోలీస్ ఆఫీసర్గా ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ నాపై మరింత బాధ్యత పెరిగిందని ప్రజల ధనమాన ప్రాణాలను రక్షించడంలో తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని పేర్కొన్నారు జీవిత కూసుమంచి సీఐ సంజీవ్ ఎస్సై రాజయ్య ఏ ఎస్ ఐ ఐ టి హరీష్ కానిస్టేబుల్ వీరస్వామి రామ్మూర్తి ఎల్వి కిషన్ సునీత సౌజన్య య హోంగార్డు ఉప్పలయ్య అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే జారే కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి



**బూర్గంపహాడ్ ఆగస్టు 16 (జనంసాక్షి)**
బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి తన కుమారుడి వివాహ వేడుకకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఎమ్మెల్యేతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందిస్తూ నూతన దంపతులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి

### నిధుల సాధనలో మంత్రులు పోటీ పడాలి: సీపీఎం

**అశ్వాపురం, ఆగస్టు 16 (జనంసాక్షి):**
సీతారామ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసి, అవసరమైన నిధులను వెంటనే కేటాయించి పూర్తి చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 18న సీపీఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు సీతారామ ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని పరిశీలించనున్నట్లు తెలిపారు.ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, వ్యవసాయానికి గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన నిధులను సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.మాటలు కాదు.. నిధులు, పనులు కావాలి అనే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగాలని, ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను సాధించడంలో సంబంధిత మంత్రులు పరస్పరం పోటీ పడాలని సూచించారు. కేవలం ప్రకటనలు, హామీలకే పరిమితం కాకుండా పనుల పురోగతిపై స్పష్టమైన కార్యాచరణ, కాలపరిమితి ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ప్రాజెక్టు వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు, ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను వాస్తవ పరిస్థితుల ఆధారంగా విశ్లేషించి, ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలపై అభిప్రాయాలను వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, రైతు సంఘం సీనియర్ నాయకులు సర్గం బాల నర్సయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు బద్దం శబ్బిరెడ్డి, మండల కార్యదర్శి మండేపూడి సాంబశివరావు, పగడాల అశోక్‌రెడ్డి, తునికేసి సుధాకర్‌రెడ్డి, మల్లెలమడుగు సీపీఎం గ్రామ కార్యదర్శి దండి రాములు, గొడుగు వెంకన్న, స్వర్గం వీరరాఘవులు, బొమ్మరాతి రామయ్య, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి

### ప్రజల సమస్యలకు స్థానికంగానే పరిష్కారం:నోడల్ అధికారిగా ఎంపీడీవో

**అశ్వాపురం ఆగస్టు 16 (జనంసాక్షి):**
మండలం: ప్రజలు జిల్లా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నారు.ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, సంబంధిత శాఖకు అప్పగించి, ఫిర్యాదుకు గ్రీవెన్స్ ఐడీ, రసీదు ఇచ్చి పరిష్కార స్థితిని ట్రాక్ చేసే విధానం అమలు చేయనున్నారు. దీంతో ఫిర్యాదు స్వీకరణ నుంచి పరిష్కారం వరకు బాధ్యత స్పష్టంగా ఉంటుంది.ప్రజావాణికి వివిధ శాఖల అధికారులు హాజరై సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంది.



స్థానికంగా సమస్యను గుర్తించడం సంబంధిత అధికారికి అప్పగించడం గడువులో పరిష్కరించడం పరిష్కార స్థితిని ప్రజలకు తెలియజేయడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని తగ్గించే అవకాశం ఉంది.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన ఆధారాలతో ప్రజావాణిలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో జి ముత్యాలరావు సూచించారు.

## 47వ డివిజన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

ఖమ్మం, (జనంసాక్షి) :
47వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు ఎస్కే. జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.








# దేశభక్తి వెల్లువెత్తిన కవి సమ్మేళనం

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 16 ( జనం సాక్షి )**
80 సంవత్సరాల స్వేచ్ఛ స్వాతంత్ర్య భారతవని లో మనం ఈరోజు సుఖ సంతోశాల వెనుక ఎందరో త్యాగధనులు ఆస్తులు అంతరాలు ప్రాణాలు పోయి, వారి గుండెదీపం ఆరితే మనకు వెలుగులు నిండాయి అని వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సభ అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనం లో ముఖ్య అతిధి గా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర పలాలు అందరికి అందేలా పేదరికం రూపు మాపడం కోసం కృషిజరగాలి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి సుభిక్షము గా సామరస్యం తో దేశం ముందుకు సాగడానికి మీ లాంటి కవులు, రచయితల కళాకారుల సహకారం ఎంతో అవసరం ఉందని ఇప్పటి వరకు సాగిన అనేక ఉద్యమాలలో పోరాటాలలో, సాహిత్యం కృషి గొప్పదని కొనియాడారు. ముదిగొండ పశువైద్యాధికారి అశోక్, బుక్కా సత్యనారాయణ, తిరు నగరి శ్రీనివాసరావు, యడవల్లి శైలజ, కృష్ణారావు శంకర్ రెడ్డి, వి. నరసింహా చారి మాట్లాడగా మన భూమి ట్రస్ట్, వికాస వేదిక సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరుగగా వికాస వేదిక బాధ్యులు మందుల వీరభద్రం, కందుల సుధాకర్ మనభూమి ఉబ్బేపల్లి అశోక్ లు సమనవ్యం చేశారు. వివిధ రంగాల ప్రముఖులు రాజకీయ నాయకులు హాజరు కాగా రెంటాల చిన్న హుస్సేన్, శోభనాద్రి, చింతమళ్ళ సునీత, అమర్నాద్, సలాం,నల్ల కృష్ణ,చుంచు వెంకట్, వీరబాబు, సుశీరామ్, రేళ్ళ శ్రీనివాస్,గుమ్మడి పుల్లయ్య తదితరులు తమ కవితలు పాటలతో కవిసమ్మేళనం అలరింప జేశారు. అనంతరం కవులకు సన్మాన కార్యక్రమం జరిగింది.

# మర్కోడులో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

### కళ్ళు కావడి భుజాన ఎత్తుకొని ముత్యాలమ్మ కు మొక్కలు చెల్లించుకున్న భక్తులు

### ముత్యాలమ్మ బోనాల సందర్భంగా డీజే పెట్టించిన మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి,ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్

ఆళ్లపల్లి ఆగస్టు 16(జనం సాక్షి)
మండల కేంద్రంలోని మర్కోడు గ్రామ పంచాయతీలో ముత్యాలమ్మ బోనాలు ఎత్తుకొని అమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు.ఈ సందర్భంగా మర్కోడు గ్రామ పంచాయతీ సర్పంచ్,సుతారి రమాదేవి,ఉప సర్పంచ్ పగలబోయిన సతీష్,గ్రామ పెద్దలు తాళ్లపల్లి వెంకన్న మాట్లాడుతూ గ్రామా రక్షణ కోసమే కాకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడే చల్లటి తల్లిగా ముత్యాలమ్మను భక్తులు కొలుస్తారని అన్నారు.భక్తులకు అమ్మవారు ఆవహించి డప్పు సప్పుల్లా మధ్య నృత్యాలతో ఆకర్షణగా నిలిచారని అన్నారు,గ్రామ పెద్ద తాళ్లపల్లి వెంకన్న మాట్లాడుతూ మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా డీజే పెట్టించి సహాయకులుగా ఉన్నారని తెలిపారు గ్రామదేవతగా ముత్యాలమ్మ అమ్మవారు దుర్గామాత లేదా కాళికాదేవి అవతారంగా నమ్ముతారని తెలిపారు అమ్మవారిని ఊరి పొలిమేరల్లో లేదా చెరువు గట్లపై ప్రతిష్టించి గ్రామ రక్షణ దేవతగా పూజిస్తారని అన్నారు పూర్వకాలంలో కలరా ప్లేగు,వంటి భయంకరమైన వ్యాధులు వ్యాపించి ప్రజలుచనిపోతుండేవారని,ఆ సమయంలో గ్రామస్తులు అమ్మవారిని శరణు వేడుకోగా తల్లి ముత్యాలమ్మ వ్యాధులను నయం చేసి ప్రజలను కాపాడిందని ఉన్నారు అమ్మవారికి కళ్ళు కావడి మోసుకు వెళ్లి మొక్కలు సమర్పిస్తారని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పశుగ్రాసం సమృద్ధిగా లభించాలని అమ్మవారికి ఊరు ప్రజలంతా మొక్కలు చెల్లిస్తారని అన్నారు. సంస్కృత పదం(భోజనం) నుండే( బోనం) అనే పదం వచ్చిందని ఇది అమ్మవారికి సమర్పించే పవిత్రమైన నైవేద్యం అని ఇట్టి బోనాన్ని ఎత్తుకొని అమ్మవారికి భక్తులు మొక్కలు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో.తాళ్లపల్లి శేఖర్, తాళ్లపల్లి రవికుమార్,తాళ్లపల్లి రమేష్, కోతి శేఖర్,సద్గుణ చారి,రణం మల్లికార్జున్, ఆరేళ్ల కనకేష్,వికాస్,మణికుమార్, చామకూరి అన్వేష్,ముప్పారపు రాము, గ్రామ ప్రజలు భక్తులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## ఎం.వి.పాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మందపల్లి నాగమణి

**ఖమ్మం రూరల్, ఆగస్టు 16 (జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ మండలం లోని ఎం.వెంకటాయపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా మందపల్లి నాగమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్, ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శుల నియామక ప్రక్రియలో భాగంగా ఈ ఎన్నిక నిర్వహించారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పెద్దలు,యువత సమక్షంలో నాగమణిని గ్రామ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకూ ఈ అవకాశం కల్పించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులు, కార్యకర్తలు, పార్టీ పెద్దలు, యువతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని, రానున్నా రోజులలో ఎం.వి.పాలెం లో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట వీరభద్రం,జిల్లా నాయకుడు కళ్లెం వెంకటరెడ్డి, స్థానిక నాయకులు కామల్ల సుందర్‌రావు, బేతంపూడి గోపి, కాశిమల్ల రమేష్, రెంటాల రాజ్‌కుమార్ బేతంపూడి.మధు, ఎం.నరసింహారావు, సీ హెచ్ వీరయ్య, భాస్కర్,నాగయ్య, సురేష్ ,నాగరాజు, హుస్సేన్, కూసు. నాగిరెడ్డి, నాగేశ్వరావు,మహేష్,వెంకన్న,రామారావు నారాయణ తదితరులు పాల్గొన్నారు.